ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 27 -11-2024 జనరల్ 1

## 92 శాతం కులగణన పూర్తి: సీఎం రేవంత్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 26:** కేంద్ర ప్రభుత్వం జనగణనతోపాటు కులగణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజ్యాంగం పవిత్రతను కాపాడుతు న్నది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ఏఐసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన రక్షణ్ అభియాన్ లో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క వర్గానికీ సామాజికి న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని చెప్పారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారమే తెలంగాణలో కులగణన చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు 92 శాతం కులగణన పూర్తయిందని వెల్లడించారు. ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను కాపాడింది కాంగ్రెస్సే అన్నారు. కులగణనతో దేశ ప్రజల ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయన్నారు. జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ పరిరక్షణలో గాంధీ పరివారం ప్రయత్నం చేస్తున్నదన్నారు.రాహుల్ గాంధీ వెంటే దేశ ప్రజలు ఉన్నారని చెప్పారు. రాహుల్ చెబుతున్న కులగణన సమాజానికి ఎక్స్ రే మాత్రమే కాదని ఇది సమాజం యొక్క మెగా హెల్త్ చెకప్ అని అన్నారు.కులగణన విషయంలో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

'నువ్వులేని లోకంలో నేనుండలేను..' భార్య మృతిని తట్టుకోలేక కాసేపటికే భర్త కూడా..!



2లో


87 మంది మహిళలపై రేప్.. 14 ఏండ్ల బాలిక నుంచి 67ఏళ్ల వృద్ధురాలి వరకు ఎవ్వరినీ వదలలే..!



3లో

18 నెలల కూతురుతో కలిసి తండ్రి ఆత్మహత్య..

కంటతడి పెట్టిస్తున్న సూసైడ్ నోట్..!



3లో

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మోడీపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు...



3లో

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీ..

◆ తెలంగాణలో మరో 3 విమానాశ్రయాలు కావాలని కేంద్రానికి రెక్వెస్ట్

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 26:** ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, ప్రజలకు రవాణా వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ మంగళవారం సాయంత్రం కలిశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన నిరభ్యంతర పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ నుంచి (ఒక విమానాశ్రయం నుంచి మరో విమానాశ్రయానికి 150 కి.మీ. దూరం ఉండాలనే నిబంధన) పొందిందని కేంద్రానికి రేవంత్ రెడ్డి తెలిపారు.



253 ఎకరాల భూ సేకరణకు అవసరమైన రూ.205 కోట్లను భారత విమానయాన సంస్థకి అందజేసిందని సీఎం వివరించారు. వరంగల్ విమానాశ్రయ పనులకు అవసరమైన అనుమతులు, అక్కడి నుంచి విమానాలు నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని రేవంత్ రెడ్డి కోరారు.

**వరంగల్‌తో పాటు మరో 3 కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటుకు ప్రతిపాదన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేదు. దానికి ప్రత్యామ్నాయంగా పాల్వంచలో 950 ఎకరాలు గుర్తించామని రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ భూమి వివరాలు ఏఏఐ అందజేశామని, వెంటనే విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి విమానాశ్రయ నిర్మాణానికి అనువుగా లేదని ఏఏఐ ప్రీ-ఫీజుబిలిటీ సర్వేలో తేలిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు రేవంత్ రెడ్డి తెలిపారు. దానికి ప్రత్యామ్నాయంగా అంతర్గాంలో 591.24 ఎకరాలను

మిగతా 2లో

## టార్గెట్ తెలంగాణ.. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఇయ్యాల మోదీ కీలక భేటీ!



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 26:** మహారాష్ట్రలో బీజేపీ భారీ విజయంతో ఆ పార్టీ హైకమాండ్ తెలంగాణపై ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పీఎం మోదీ నేరుగా రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమావేశం కానున్నారు. రేపు ఉదయం 11 గంటలకు పార్లమెంట్ రూమ్ నంబర్ 54లో వీరి భేటీ జరగనుంది. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఎంపీలు ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. వీరితో పాటు బీజేపీ ఎమ్మెల్యేల బృందం ఢిల్లీ వెళ్లింది.. గత పార్లమెంట్ ఎన్నికల్లో అధికారంలో

మిగతా 2లో


## మా మెయిన్ టార్గెట్ అదే.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన కామెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , నవంబర్ 26:** నీటి వనరుల సంరక్షణ మరియు పర్యావరణ సమతుల్యత హైడ్రా ప్రధాన లక్ష్యమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ లో నేషనల్ ఇన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో బ్రెయిన్‌స్ట్రోమ్ సెషన్ ఆన్ అర్బన్ లేక్ మేనేజ్‌మెంట్ పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఇందులో హైడ్రా తరుపున కమిషనర్ ఏవీ రంగనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. అలాగే




మిగతా 2లో

## ఉగ్రవాదానికి భారత్ బదులిస్తుంది: ప్రధాని మోదీ



2



## కేటీఆర్ అరెస్టు లేనట్లేనంట.. రేవంత్ అందుకే వెనక్కి తగ్గారా... ?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 26:** అరెస్టు కావడానికి నేను రెడీ అని కేటీఆర్ చాలెంజ్ చేసి చాలా రోజులు అయింది. ఓ రాత్రి ఆయనను అరెస్టు చేస్తారన్న అనుమానంతో ఆయన ఇంటి వద్ద పార్టీ నేతలు కాపలా కాశారు. కానీ ఆయన అరెస్టు కాలేదు. అసలు పోలీసులు కేటీఆర్ ను అరెస్టు చేసే ప్రయత్నం చేయలేదు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భిన్నంగా స్పందించారు. జైలుకు వెళ్లిన వాళ్లంతా సీఎంలు అవుతున్నారని తాను కూడా జైలుకెళ్లాలనుకుంటున్నారని సెటైర్ వేశారు. రేవంత్ స్పందనను బట్టి చూస్తే కేటీఆర్ అరెస్టు లేదని అనుకోవచ్చంటున్నారు.

**ఫార్ములా ఈ రేసు కేసులో విచారణకు అనుమతి ఇవ్వని గవర్నర్**

బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ ఈ రేసు విషయంలో రూ. 55 కోట్ల గోల్ మాల్ జరిగిందని ప్రభుత్వం గుర్తించింది. లెక్కాపత్రం లేకుండా రూ. 55కోట్లను విదేశీ కంపెనీకి తరలించారని కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయంలో బాధ్యుడు అవ్వాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి తన తప్పం లేదని

మిగతా 2లో

## చిట్టి నాయుడి చిప్ దొబ్బింది.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 26:** సీఎం రేవంత్ రెడ్డి గత సోమవారం ప్రెస్ మీట్ అంతా ఫ్రస్టేషన్, నిరాశ, నిస్పృహతో కనిపించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీతో తిట్లు పడిన తర్వాత వెనక్కి తగ్గాల్సి వస్తుందన్న బాధతో నన్ను కూడా ఇష్టమొచ్చినట్లు తిట్టాడని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికి ఆయన అనుకున్న ముఖ్యమంత్రి పదవి వచ్చిందని.. కావాల్సినంత దోపీడి జరుగుతుందని.. ఇంకా ఎందుకు మమ్మల్ని తిడుతున్నాడో అర్థం కావటం లేదని విమర్శించారు. నిన్న ఆయన మాట్లాడిన మాటలు విన్న తర్వాత చిట్టినాయుడును చిప్ దొబ్బినట్లు అనిపించిందని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు

మిగతా 2లో

## ఆపరేషన్ ఆకర్ష్.. కాంగ్రెస్‌లోకి ముగ్గురు మాజీ మంత్రులు..!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 26:** తెలంగాణలో మరోసారి ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టింది కాంగ్రెస్. ఈసారి రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను టార్గెట్ చేస్తూ వ్యూహాలు రచిస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ వాసులు కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా ఇచ్చిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లో బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని

మిగతా 2లో

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS


Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 27 -11-2024



# వీడెవడ్రా.. ఏకంగా శ్రీవారి హుండీకే కన్నం.. ఆ తర్వాత ఏం జరిగిందంటే..



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, నవంబర్ 26:** కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల తిరుపతి క్షేత్రం నిత్య కల్యాణం పచ్చ తోరణం అన్న చందంగా ఉంటుంది. స్వామి వారిని దర్శించుకోవడానికి నిత్యం దేశవిదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. ఇలా అనునిత్యం తిరుమల క్షేత్రం భక్త పారవశ్యంతో ఎల్లప్పుడూ కళకళలాడుతూనే ఉంటుంది. దానికి తగినట్లుగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఎప్పటికప్పుడు కీలక చర్యలు తీసుకుంటూనే ఉంటుంది. అలాంటి తిరుమల క్షేత్రంలోనే.. ఓ భక్తుడు వడ్డీ కాసుల వాడి హుండీకే కన్నం పెట్టాడు.. ఈ ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.. వివరాల ప్రకారం.. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన తమిళనాడుకు చెందిన భక్తుడు దొంగలా మారాడు. దేవదేవుడి హుండీపైనే కన్నేసి చోరీకి పాల్పడ్డాడు. సీసీ కెమెరా మానిటరింగ్ చేస్తున్న జ్ఞానేంద్ర అనే ఆపరేటర్ గుర్తించి విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో భక్తుడు ముసుగులో వచ్చిన దొంగ వ్యవహారం బయటపడింది. హుండీ చోరీకి పాల్పడ్డ భక్తుడుని పట్టుకుని అతని నుంచి రూ 15 వేలు స్వాధీనం చేసుకున్నారు. అతన్ని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.. అనంతరం తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు విజిలెన్స్ అధికారులు. ఈ ఘటన ఈనెల 23న మధ్యాహ్నం 2 గంటలకు ఘటన జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఆలయంలోని స్టీల్ హుండీ నుంచి తమిళనాడుకు చెందిన వేణులింగం నగదు చోరీ పారిపోయాడని తేల్చారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా చోరీ జరిగినట్లు భద్రతా సిబ్బంది గుర్తించారని, నిందితుడిని పట్టుకున్నామని పోలీసులు తెలిపారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీ..

రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని... అక్కడి విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

**భూమి ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమని స్పష్టత**

ఆదిలాబాద్‌లో భారత వైమానిక దళం ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉంది. పూర్తి స్థాయి కార్యకలాపాలకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమని రామ్మోహన్ నాయుడుకు తెలంగాణ సీఎం తెలిపారు.

అదనంగా అవసరమైన భూమి సేకరించి అప్పగించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. గిరిజనులు ఎక్కువగా ఉంటే ఆదిలాబాద్‌కు వెంటనే విమానాశ్రయం మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర మంత్రులను సీఎం రేవంత్ రెడ్డి కలిసిన కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీలు కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.రఘురామిరెడ్డి, డాక్టర్ కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

**బాపూఘాట్ అభివృద్ధికి 222.27 ఎకరాలు బదిలీ చేయండి – రేవంత్ రెడ్డి**

బాపూ ఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని భూమిని బదిలీ చేయాలని కేంద్రాన్ని రేవంత్ రెడ్డి కోరారు.

మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూ ఘాట్ ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రం గా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## చిట్టి నాయుడి చిప్ దొబ్బింది.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు

గుప్పించారు. మేము అదానీకి ప్రాజెక్టులు ఇచ్చామంటాడు. ఎంపీగా కూడా పనిచేసిన ఈయన జాతీయ రహదారుల ప్రాజెక్టులు మేము ఇచ్చామంటున్నాడని మండిపడ్డారు. ప్రజలను తక్కువ అంచనా వేస్తూ వాళ్లను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగా ఇంత తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ చెప్పే వాటిని ప్రజలు నమ్మరని.. మీడియా ఎవ్వరూ కూడా నమ్మరని స్పష్టం చేశారు. రక్షణ శాఖకు ఇచ్చిన ప్రాజెక్టులు మేము ఇచ్చామంటాడు.. రక్షణ శాఖ మా చేతిలో ఉంటుందా? మరీ రాజ్ నాథ్ సింగ్ గారు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. విద్యుత్ ప్రాజెక్ట్ కూడా కేంద్రం ఇచ్చిందే. ఇంత తెలివితక్కువగా మాట్లాడితే ఏం అనుకోవాలని కేటీఆర్ అన్నారు.

## మా మెయిన్ టార్గెట్ అదే.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన కామెంట్స్

తెలంగాణ పట్టణీకరణ చెందుతున్న రాష్ట్రం అని, ఇప్పటికే 48 శాతం జనాభా పట్టణీకరణ చెందిందని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2050 నాటికి దాదాపు 75 నుంచి 80 శాతం అర్బనైజ్ అయ్యే అవకాశం ఉందని, అందుకే హైదరాబాద్ లోని చెరువులను కాపాడాల్సి బాధ్యత ఎంతైనా ఉందని చెప్పారు. చెరువుల పరిసరాలను తనిఖీ చేసి నీటి వనరుల సంరక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం కోసమే ప్రభుత్వం హైడ్రాను ఒక ఏజెన్సీగా తీసుకొచ్చిందని స్పష్టం చేశారు. ఇందు లో భాగంగానే ఈ కార్యక్రమంలో పాల్గొని నిపుణుల సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందని రంగనాథ్ తెలిపారు.

## పిల్లలకు అర్థమయ్యేలా రాజ్యాంగం.. ఏపీ మంత్రి నారా లోకేష్..




**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, నవంబర్ 26 :** విద్యా శాఖలో వచ్చే ఏడాది నుంచి, ప్రతి విద్యార్థికి బాలల భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, పిల్లలకు అర్థమయ్యేలా రాజ్యాంగం గురించి ఇందులో వివరిస్తామని, రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలని ఏపీ మంత్రి నారా లోకేష్ సూచించారు..మంగళవారం ఏపీ సెక్రటేరియట్ లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఇతర మంత్రులతో కలిసి పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం 26 నవంబర్ 1949న వచ్చిందన్నారు.. రాజ్యాంగ రూపకర్తలను మనం స్మరించుకోవాలని, హెూం సెక్రటరీ తప్ప మిగతా ఐపీఎస్ లు ఎవరూ లేరు ఈ సమావేశంలో రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలన్నారు .

## హైమావతిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 26:** అంబర్ పేట నియోజకవర్గం అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ లో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్కూల్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో స్కూల్ కరస్పాండెంట్ ఆవుల నిరంజన్ విద్యార్థులచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం మన రాజ్యాంగం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టార్గెట్ తెలంగాణ.. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఇయ్యాల మోదీ కీలక భేటీ!

ఉన్న కాంగ్రెస్ తో పోటీ పడి 8 సీట్లను బీజేపీ గెలుచుకుంది. అయినా.. రాష్ట్రంలో పార్టీ దూకుడు మీద లేదన్న విమర్శలు చాలా రోజులుగా వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ నేతలతో తెలంగాణ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం పై అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు మోదీ దిశా నిర్దేశం చేసే అవకాశం ఉంది. అయితే.. ఈ కీలక భేటీకి బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి మాత్రం హాజరుకావడం లేదు. కూతురు పెళ్లి సంగీత్ నేపథ్యంలో ఆయన బహ్రెయిన్ వెళ్లారు.

**కొత్త చీఫ్ పై క్లారిటీ?**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుంచి కొత్త అధ్యక్షుడి ఎంపికపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా కూడా ఉన్నారు. దీంతో ఆయన స్టేట్ పాలిటిక్స్ పై అంతగా ఫోకస్ పెట్టడం లేదు. అయితే.. నేతల మధ్య ఏకాభిప్రాయం రాకపోవడం కారణంగానే రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక వాయిద పడుతూ వస్తుందన్న చర్చ సాగుతోంది. ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్నారు. రేపు ప్రధానితో భేటీ తర్వాత అధ్యక్ష ఎన్నికపై సైతం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కేటీఆర్ అరెస్టు లేనట్లేనంట.. రేవంత్ అందుకే వెనక్కి తగ్గారా...?

అంతా కేటీఆర్ ఆదేశించడం వల్లే తాను చేశానని నివేదిక ఇచ్చారు. అయితే ఆ ఆదేశాలు నోటి మాట ద్వారా ఇచ్చారని చెబుతున్నారు. దీంతో నగదు అక్రమంగా తరలించారని ఏసీబీ కేసు నమోదు చేసిం ది. కేటీఆర్ కీలక పాత్ర కాబట్టి ఆయనను ప్రశ్నించడానికి అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులపై కేసులు పెట్టారంటే.. 17A ప్రకారం గవర్నర్ అనుమతి ఉండాలి. అయితే ఇప్పటి వరకూ గవర్నర్ అనుమతి రాలేదు.

**గవర్నర్ అనుమతి వస్తే అరెస్టు చేస్తామంటున్న రేవంత్**

గతంలో రేవంత్ మీడియాతో మాట్లాడినప్పుడు గవర్నర్ అనుమతి వస్తే అరెస్టు చేస్తామని ప్రకటించారు. ఆ రూ. 55కోట్లు ఎక్కడికిపో యాయో తేలుతుందని చెప్పుకొచ్చారు. మరో మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి దీపావళిలోపే బాంబులు పేలుతాయన్నారు. కానీ ఏవీ పేలలేదు. అంతే కాదు ఇప్పుడు అరెస్టు అయితే సానుభూతి వస్తుందన్న కోణంలో ప్రభుత్వ పెద్దలు చూస్తున్నారు. అందుకే కేటీఆర్ అరెస్టు ఉండకపోచవచ్చి అంటున్నారు.

**కలెక్టర్ పై దాడికేసులో అరెస్టుకు గవర్నర్ అనుమతి అక్కర్లేదు !**

నిజానికి కేటీఆర్ ను ఫార్ములా ఈ రేసు కేసు విషయంలో కాకపో యినా.. కలెక్టర్ పై దాడి కేసులో అరెస్టు చేస్తారని అనుకున్నారు. ఆ కేసులో అరెస్టు చేయడానికి గవర్నర్ పర్మిషన్ అక్కర్లేదు. అయితే పోలీసులు మాత్రం అరెస్టు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తొందరపడి అరెస్టులు చేయడం వల్ల వారికి రాజకీయంగా మేలు జరుగుతుందని అలాంటి పరిస్థితి లేకుండా.. వారిని అరెస్టు చేయడం కరెక్టే అనే భావన వచ్చే వరకూ వారు చేసిన తప్పుల్ని ప్రజల ముందు పెట్టాలని ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోందది. ఈ లెక్క ప్రకారం కేటీఆర్ అరెస్టు ఇప్పుడల్లా ఉండకపోవచ్చని అంటున్నారు.

# ఆపరేషన్ ఆకర్ష్.. కాంగ్రెస్‌లోకి ముగ్గురు మాజీ మంత్రులు..!

బలహీనం చేసేందుకు కాంగ్రెస్ పెద్దలు స్కెచ్ లు వేస్తున్నారు. ఈ క్రమంలోనే కీలక నేతలను, పలువురు కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే కొందరు కార్పొరేటర్లతో కాంగ్రెస్ నేతలు మంతనాలు జరిపి.. చేరికకు కూడా వారు సిద్ధమైనట్లు సమాచారం.

**ముగ్గురు బీఆర్ఎస్ మాజీ మంత్రులు?..**

బహిరంగ సభల్లో, ప్రెస్ మీట్ లలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిసారి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలనను కారు పార్టీ నుంచి దింపి తమ పార్టీలో కాంగ్రెస్ చేర్చుకున్న విషయం తెలిసిందే.

అయితే తాజాగా హైదరాబాద్ లో పట్టు ఉన్న నేతలకు కాంగ్రెస్ వల విసిరినట్లు సమాచారం. ఇందులో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి ఉన్నారు. ఈ ముగ్గురికి కాంగ్రెస్ లో చేర్చుకోవాలని ఆ పార్టీ నేతలు మంతనాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

వీరి చేరిక వల్ల హైదరాబాద్ జంట నగర్లో గులాబీ పవర్ నుం తగ్గించి హస్తం హవా పెంచుకోవాలని కాంగ్రెస్ పెద్దలు నిర్ణయం తీసుకున్నట్లు గాంధీ భవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ముగ్గురు మాజీ మంత్రుల్లో ఇద్దరి చేరిక.. మల్లారెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్ దాదాపు ఖరారైనట్లు సమాచారం. సబితా మాత్రం కొంచెం సందేశంలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. మరి వీరి చేరిక ఎప్పుడు జరుగుతుందో వేచి చూడాలి. ఒకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు.. మరోవైపు గ్రేటర్ ఎన్నికలతో రానున్న రోజుల్లో తెలంగాణ రాజకీయాలు మరింత హీటెక్కనున్నాయి.

**కేసులు, అరెస్టుల భయం..?**

తెలంగాణ ఎన్నికల్లో ఓటమి చెందిన బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు అరెస్టులు, కేసుల భయం పట్టుకుందని అంటున్నారు రాజకీయ నిపుణులు. అయితే.. కేసులు, అరెస్టుల నుంచి బయటపడేందుకే మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ప్రచారం జోరుగా జరుగుతోంది. మల్లారెడ్డిపై భూ అక్రమాల కేసులు.. గొర్రెల పంపిణీ స్కామ్ కేసులో తలసాని శ్రీనివాస్ యాదవ్.. ఇలా ఇద్దరు చుట్టూ కేసుల ఉచ్చు బిగుసుకుంటోంది. ఈ కేసుల నుంచి బయటపడాలంటే.. తాము కాంగ్రెస్ లో చేరడమే కరెక్ట్ అని వారి భావించారని.. త్వరలో వీరి చేరిక తథ్యం అని వార్తలు వస్తున్నాయి. అయితే పార్టీ మార్పుపై వీరి స్పందించకపోవడంతో ఈ ప్రచారాలకు మరింత బలం చేకూరినట్లైంది. మరి వీరి పార్టీ మారుతారా? లేదా బీఆర్ఎస్ లోనే కొనసాగుతారా? అనేది వేచి చూడాలి.

# 'నువ్వులేని లోకంలో నేనుండలేను..' భార్య మృతిని తట్టుకోలేక కాసేపటికే భర్త కూడా.. !

**ఇయ్యాల్టి న్యూస్, సూర్యపేట, నవంబర్ 26:** భార్యాభర్తల బంధం శాశ్వతం. ఇద్దరూ ఒకరికోసం ఒకరు బతకడమే జీవితం. మూడు ముళ్ళు, ఏడు అడుగులు వేసి కష్ట సుఖాల్లో తోడుంటానని పెళ్లి నాడు ఇచ్చిన మాట నిజం చేశాడు ఓ వృద్ధుడు. 60 ఏళ్లు అన్యోన్య సంసార జీవితం గడిపారు. కష్టాల్లో సుఖాల్లో ఒకరికొకరు తోడుగా నిలిచారు. అనారోగ్యంతో భార్య మృతి చెందిన గంటల వ్యవధిలో 'నువ్వులేని లోకంలో నేనూ ఉండను' అంటూ బెంగతో భర్త కూడా కన్ను మూశాడు. మూడుముళ్లు, ఏడడుగులతో ఏర్పడిన ఆ బంధం కాటికి చేరే వరకూ అలాగే సాగింది. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన కొమ్ము వీరయ్య (75), కొమ్ము ఎల్లమ్మ (70) దంపతులకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కొద్దిపాటి వ్యవసాయ భూమితో పిల్లలను పెంచి, పెద్ద చేసి, పెళ్లిళ్లు చేశారు. పిల్లలను ప్రయోజకులను చేసి తమ బాధ్యతలు నిర్వర్తించారు. వృద్ధాప్యంలో కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ఆ దంపతులు అన్యోన్య జీవితం గడిపారు. జీవిత చరమాంకంలో గ్రామంలోనీ చిన్న కొడుకు పరమేష్ ఇంట్లో ఉంటున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భార్య ఎల్లమ్మ బాగోగులను వీరయ్య ఎంతో ప్రేమగా చూసుకుంటున్నాడు.ఈ క్రమంలోనే భార్య ఎల్లమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. తల్లి అంత్యక్రియలను సోమవారం




చేయనున్నట్లు కొడుకులు, బంధువులకు భర్త వీరయ్య సమాచారం అందించారు. భార్య మృతదేహం వద్ద కుమిలిపోతూ కూర్చున్న భర్త వీరయ్య అదే రోజు అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుమారులు స్థానికంగా చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి వీరయ్య అర్ధరాత్రి మృతి చెందాడు. ఎంతో అన్యోన్యంగా ఉండే దంపతులు మృత్యువులోనూ కలిసి లోకాన్ని వీడడంతో గ్రామస్థులు కంటతడి పెట్టారు. వీరయ్య, ఎల్లమ్మలకు బంధువులు సోమవారం మిర్యాల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# ఉగ్రవాదానికి భారత్ బదులిస్తుంది: ప్రధాని మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 26:** ఉగ్రవాదానికి ధీటుగా భారత్ సమాధానమిస్తుందని ప్రధాని మోదీ చెప్పారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం సుప్రీంకోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రాజ్యాంగమే మనకు మార్గదర్శి అని చెప్పారు. భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ళు గడిచింది. దీనిని పురస్కరించుకుని ఢిల్లీలోని సుప్రీంకోర్టులో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ప్రధాని మోదీతో పాటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా పాల్గొన్నారు. రాజ్యాంగమే మనకు మార్గదర్శి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ళయింది. భారత రాజ్యాంగం కాల పరీక్షకు నిలిచింది.

రాజ్యాంగం అంటే కేవలం పత్రం కాదు.. ప్రజాస్వామ్య దీపిక. రాజ్యాంగం, రాజ్యాంగ నిర్మాతలకు శిరస్సువంచి నమస్కరిస్తున్నా అంటూ మోదీ మాట్లాడారు. దేశంలో అన్ని చోట్లా రాజ్యాంగమే అమలు అవుతుందని గట్టిగా చెప్పారు. జమ్మూ%-%కాశ్మీర్‌లో ఇప్పుడు రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చింది. ఇప్పుడు అక్కడ ఉగ్రవాదానికి ధీటుగా బదులిస్తామని మోదీ హెచ్చరించారు. అన్నింటికన్నా, అందరికన్నా దేశమే ముందు అన్న భావనను రాజ్యాంగం సజీవంగా ఉంచుతుంది అని మోదీ అన్నారు. ముంబయి మారణ హెూమం దుర్ఘటన ఇదే రోజు జరిగింది.. ఆ విషాద ఘటనలో మృతిచెందిన వారికి నివాళులర్పిస్తున్నా అని అన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సంవిధాన్ దివస్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 26:** భారత 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ బర్కత్ పుర బీజేపీ సీటి కార్యాలయంలో మంగళవారం సంవిధాన్ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, సికింద్రాబాద్ బీజేపీ పార్లమెంట్ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ తదితరులు హాజరై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

## సుప్రీంకోర్టు తీర్పు అత్యంత బాధాకరం.. సుప్రీం తీర్పుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులే కారణం: బండి సంజయ్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 26:** జేఎన్జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాచాల్సిందేననిన అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని అన్నారు. 17 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌజింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారు. నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయి. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరం. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలని బండి సంజయ్ అన్నారు.

## మాటలే తప్ప చేతలు లేని సీఎం రేవంత్ సర్కార్ : హరీష్ రావు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 26:** విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని మాజీ మంత్రి టి.హరీష్ రావు విమర్శించారు. సీఎం రేవంత్ సర్కార్ కు మాటలే తప్ప చేతలు లేవని మండిపడ్డారు. రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలల్లో వంద మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి, పది రోజులు కూడా గడవలేదని, మళ్ళీ మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన చోటుచేసుకున్న తీరు గురుకులాల అధ్వాన్న దుస్థితికి నిదర్శనమన్నారు.

30 మంది విద్యార్థులు వాంతులు, కడుపు నొప్పితో మహబూబ్ నగర్ జిల్లా దవాఖానలో చేరడం ఆందోళన కల్గిస్తుందని, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలని.. ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలని హరీష్ రావు ప్రశ్నించారు.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 27 -11-2024



# ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణ... నష్టాల్లో ముగిసిన మార్కెట్లు



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, నవంబర్ 26 :** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. దీనికి తోడు ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో మార్కెట్లు నష్టాలను చవిచూశాయి. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 105 పాయింట్లు నష్టపోయి 80,004కి పడిపోయింది. నిఫ్టీ 27 పాయింట్లు కోల్పోయి 24,194 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 84.33గా ఉంది.బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్: ఏసియన్ పెయింట్స్ (1.79%), ఇన్ఫోసిస్ (1.73%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (1.11%), టీసీఎస్ (0.85%), రిలయన్స్ (0.60%).టాప్ లూజర్స్: అదానీ పోర్ట్స్ (-3.23%), అల్ట్రాటెక్ సిమెంట్ (-3.07%), సన్ ఫార్మా (-2.48%), ఎన్టీపీసీ (-1.90%), మహీంద్రా అండ్ మహీంద్రా (-1.87%).



# 87 మంది మహిళలపై రేప్.. 14 ఏండ్ల బాలిక నుంచి 67ఏళ్ల వృద్ధురాలి వరకు ఎవ్వర్నీ వదలలే...!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 26 :** ఐరోపా దేశమైన నార్వేలో షాకింగ్ కేసు వెలుగు చూసింది. నార్వేలోని ఓ గ్రామంలో వైద్యుడు 87 మంది మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ కేసును నార్వే చరిత్రలోనే అతిపెద్ద లైంగిక వేధింపుల కుంభకోణంగా అభివర్ణిస్తున్నారు. గత 20 ఏళ్లుగా ఇలాంటి ఈ మహిళలపై అత్యాచారం చేస్తూ వచ్చాడు. 55 ఏళ్ల నిందితుడి పేరు ఆర్నే బై. 87 మంది మహిళలతో లైంగిక సంబంధాలు పెట్టుకున్నట్లు ఇతనిపై ఆరోపణలు వచ్చాయి. వీరిలో ఇద్దరు మైనర్లు బాలికలు ఉన్నట్లు తెలిసింది. 'ది సన్' ప్రకారం.. 67 వయసు వృద్ధురాలి నుంచి14 సంవత్సరాలు బాలిక వరకు ఎవ్వర్నీ వదల్లేదు.. అయితే తాజాగా గొంతు నొప్పి కోసం నిందితుడి క్లినిక్‌ని సందర్శించిన ఓ మహిళకు చేదు అనుభవం ఎదురైంది. తన ప్రైవేట్ పార్టులో బాటిల్ చొప్పించాడని మహిళ ఆరోపించింది. నొప్పితో తాను చనిపోయేదానిని అని ఆమె వాపోయింది. ఆ మహిళ తనపై జరిగిన అఘాయిత్యానికి వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లింది. దీంతో ఈ కీచక వైద్యుడి బుద్ధి బయటపడింది. నిందితుడు ఆర్నే బై ఇప్పటికే మూడు రేప్ కేసులు, 35 పదవి దుర్వినియోగం అభియోగాలు ఎదుర్కొంటున్నాడు. అతడికి 21 సంవత్సరాల వరకు జైలు శిక్ష కూడా విధించారు. ఈ కేసులో 6,000 గంటల కంటే ఎక్కువ అసభ్యకరమైన, ప్రమాదకరమైన వీడియోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రోగులకు తెలియకుండానే స్త్రీ జననేంద్రియ పరీక్షలు చేయించడం కూడా వీడియోలో కనిపిస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన ఛార్జిషీట్ కూడా బయటకు వచ్చింది. ఛార్జిషీట్ ప్రకారం.. నిందితుడు ఎటువంటి వైద్య కారణం లేకుండా మహిళల ప్రైవేట్ భాగాలలో 'బాటిల్ వంటి' స్థూపాకార వస్తువును చొప్పించాడు. అలాగే, విచారణలో బై రికార్డ్ చేసిన అనేక బాధాకరమైన వీడియోలను కోర్టులో ప్రదర్శించారు. ప్రభుత్వ న్యాయవాది రిచర్డ్ హౌగెన్ లింగ్ కేసును విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మా వద్ద దాడికి సంబంధించిన వీడియో రికార్డింగ్ ఉంది. ఈ కేసులో మా దగ్గర బలమైన ఆధారాలు ఉన్నాయి. ఛార్జిషీటులోని నేరాన్ని వీడియో ద్వారా వివరించవచ్చు." అని పేర్కొన్నారు. అతడికి 21 ఏళ్ల శిక్ష కూడా విధించారు.

# అణు యుద్ధాలకు సిద్ధంగా ఉండండి : రష్యా హెచ్చరిక



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 26 :** పశ్చిమ దేశాలు అణు యుద్ధాల కు సిద్ధంగా ఉండాలని రష్యా హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా, యూరప్ దేశాలు ఉక్రెయిన్ కు అణ్వాయుధాలు సరఫరా చేసి భారీ యుద్ధానికి తెరలేపారని రష్యన్ సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ డిమిత్రి మెద్వదేవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచంలోని ఎంతో మంది అమాయకుల ప్రాణాలు తీసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. మాపై అణ్వాయుధాలు ప్రయోగిస్తే జరగబోయే పరిణామాలకు పశ్చిమ దేశాలు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఇటీవల అమెరికా, యూరప్ వర్గాలు ఉక్రెయిన్ కు అణు ఆయుధాలు సరఫరా చేసేందుకు సిద్ధమవుతున్నట్టు న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాసింది. అలాగే బ్రిటన్ భారీగా క్షిపణులకు ఉక్రెయిన్ కి తరలించింది. రష్యాపై క్షిపణుల దాడికి పశ్చిమ దేశాలు కీవ్‌కు అనుమతులు ఇచ్చినట్టు సమాచారం. దీంతో తాము కూడా అణ్వాయుధాలను వాడేందుకు సిద్ధమవుతున్నట్టు రష్యా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# ఈవీఎం వద్దు.. బ్యాలెట్ పేపర్‌కు అయితేనే ఓకే : ఖర్గే



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 26 :** ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్) విధానం వద్దని బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించేలా 'భారత్ జోడో యాత్ర' లాగా దేశమంతా మరో క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారు. బీజేపీ ప్రజలను విడదీసేందుకు స్లోగన్స్ ఇస్తోందన్నారు. దేశంలో ఐకమత్యం ఉండాలంటే బీజేపీ వెంటనే ద్వేషాన్ని ఆపాలన్నారు. ప్రధాని మోడీ, బీజేపీ రాజ్యాంగాన్ని గౌరవించాల్సింది పోయి అణగదొక్కాలని చూస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని ఎంతో కష్టపడి ఏర్పాటు చేసిందని.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. బీజేపీ మునిగిపోకుండా ఉండేందుకు కూటమి సభ్యులపై ఆధారపడి ప్రభుత్వాన్ని నడుపుతోందన్నారు. బీజేపీ మెజార్టీలో లేదని మైనార్టీలో కొనసాగుతోందన్నారు. ఒక కాలిని ఏపీ సీఎం చంద్రబాబుపై, మరో కాలిని బీహార్ సీఎం నితీష్ కుమార్‌పై వేసి ప్రభుత్వాన్ని నడుపుతోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం శివసేన(యూబీటీ)నేత సంజయ్ రౌత్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుకూ, కర్ణాటక హోంమంత్రి జీ.పరమేశ్వ రలు బ్యాలెట్ విధానం ద్వారానే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈవీఎంల పనితీరుపై వీరంతా సందేహాలు వ్యక్తం చేశారు.


# బరాత్ వదిలి..పెండ్లి కొడుకు చేసిన పనికి అందరూ షాక్...!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 26:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్‌లోని దంగర్వాలీలో ఓ వింత ఘటన వెలుగులోకి వచ్చింది. నవంబర్ 23న ఆ ప్రాంతంలో జరిగిన ఓ వివాహ వేడుకలో సినీ హీరోలా తన దండలోంచి కరెన్సీ నోట్లను దొంగిలించిన యువకుడిని వరుడు వెంబడించి పట్టుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.సమాచారం ప్రకారం వరుడు గుర్రపు స్వారీ చేసి కుటుంబ సమేతంగా గుడికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఇంతలో వెనుక నుంచి ఓ యువకుడు పరుగెత్తుకుంటూ వచ్చి పెళ్లికొడుకు మెడలోని నోట్ల దండలో నుంచి ఒకనోటు తీసుకుని పారిపోయాడు. దీంతో షాకైన వరుడు.. వెంటనే పెళ్లి వేడుకను వదిలి పారిపోతున్న యువకుడిని వెంటాడాడు. సినీ పక్కీలో ఛేజ్ చేశాడు. ఆ నోట్ల దండలో నుంచి తీసుకున్న ఒక్క నోటుతో పారిపోయిన యువకుడు సమీపంలో పార్క్ చేసిన టాటా మ్యాజిక్ లోడర్‌లోకి వెళ్లి దాక్కున్నాడు. ఇంతలో డ్రైవర్ వాహనాన్ని స్టార్ట్ చేసి బయల్దేరాడు. కానీ వరుడు వదల్లేదు. వాహనం డోర్‌కు వేలాడుతూ, వాహనాన్ని ఆపమని పదేపదే



కోరారు. ఆపకపోవడంతో డోర్‌లో నుంచి వాహనంలోకి దూకి దొంగను పట్టుకున్నాడు. ఇంతలో వరుడి కుటుంబీకులు కూడా అక్కడికి చేరుకుని వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించారు.వాహనం ఆపిన తర్వాత పెళ్లికొడుకు, అతని కుటుంబ సభ్యులు దొంగను పట్టుకున్నారు. ఆగ్రహంతో యువకుడిని, డ్రైవర్‌ను తీవ్రంగా కొట్టారు. ఒక్క నోటు కోసం ఇంత పెద్ద గొడవ జరుగుతుందని తనకు తెలియదని ఆ యువకుడు క్షమాపణలు చెప్పాడు. ఆ తర్వాత వరుడి కుటుంబీకులు అతడిని క్షమించి వదిలేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించిన అక్కడున్నవారు తీసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వరుడి ధైర్యసాహసాలు, జనాల నవ్వు వీడియోలో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఈ ఘటన పెళ్లికొడుకు ధైర్యసాహసాలను చాటిచెప్పడం చర్చనీయాంశంగా మారింది. దంగర్వాలీలో జరిగిన ఈ సంఘటన జనానికి వినోదాన్ని పంచింది. అయితే అదే సమయంలో చిన్న చర్యలు కొన్నిసార్లు పెద్ద దుమారాన్ని సృష్టిస్తాయి.

# 18 నెలల కూతురుతో కలిసి తండ్రి ఆత్మహత్య.. కంటతడి పెట్టిస్తున్న సూసైడ్ నోట్..!




**ఇయ్యాల్టి న్యూస్, నిజామాబాద్, నవంబర్ 26:** కళ్ళ ముందే తన కూతురు, భార్య అనారోగ్యంతో బాధపడడం చూడలేకపోయిన ఓ వ్యక్తి దారుణానికి ఒడిగట్టాడు. తన 18 నెలల కూతురుతో కలిసి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మానసికస్థితి బాగాలేని ఆ చిన్నారితో కలిసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి కూతుర్లు ఇద్దరు చనిపోగా ఇప్పుడు ఆయన రాసిన సూసైడ్ నోట్ అందరినీ కంటతడి పెట్టిస్తుంది. ఒకవైపు అప్పులు, మరోవైపు అనారోగ్య సమస్యలు తాళలేక చనిపోతున్నానని, మరో పెళ్లి చేసుకుని సుఖంగా ఉండాలని తన భార్యకు సూచిస్తూ సూసైడ్ నోట్ రాశాడా వ్యక్తి. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. అప్పుల బాధ, భార్య, కుమార్తె ఆరోగ్య సమస్యల వల్ల జీవితంపై విరక్తి చెందిన వ్యక్తి, తన కుమార్తెతో సహా ఆత్మహత్యకు పాల్పడ్డాడు క్రాంతి అనే వ్యక్తి.ఈ విషాదకర ఘటన సోమవారం(నవంబర్ 25) తెల్లవారుజామున ప్రాంతంలో నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజుల్‌పేట్ బోయిగల్లీకి చెందిన రఘుపతి క్రాంతి(35), మానస దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి 18 నెలల పెద్దకూతురు, నెల రోజుల చిన్న కూతురు ఉన్నారు. క్రాంతి ధర్మారంలోని గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ ద్వారా అటెండర్‌గా పనిచేస్తున్నాడు. అతని పెద్ద కూతురు నేహ(18నెలలు) పుట్టినప్పటి నుంచి మెదడు సమస్యతో బాధపడుతోంది. మరోవైపు భార్య మానసకు కూడా ఇటీవలే గుండె సంబంధిత వ్యాధి వచ్చింది. భార్యకు గుండె ఆపరేషన్ కూడా చేయించాడు. వీరి వైద్యం కోసం క్రాంతి అప్పుల పాలు అయ్యాడు.అయితే జీవితంపై విరక్తి చెందిన క్రాంతి, కూతురు నేహాతో కలిసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. క్రాంతి, నేహా మృతదేహాలను పోలీసులు వెలికి తీశారు. బైక్‌పై వచ్చి న్యాల్‌కల్ చెరువులో ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు గుర్తించారు. అక్కడ లభించిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో క్రాంతి తన ఆత్మహత్యకు గల కారణాలను వివరించిన తీరు అందరిని కలిచివేస్తోంది. ఆదివారం(నవంబర్ 24) తన పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపిన క్రాంతి ఉదయం అందరూ నిద్రిస్తున్న సమయంలో తన పెద్ద కూతురు నేహాను తీసుకుని వెళ్ళాడు. న్యాల్కల్ చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే తన ఆర్థిక పరిస్థితి భార్య, కూతురు అనారోగ్య సమస్యల వల్లే తాను చనిపోతున్నానని రాసుకొచ్చాడు. అంతేకాకుండా భార్య మానస వేరే పెళ్లి చేసుకుని సుఖంగా ఉండాలని తనను నిందించే ఉద్దేశం లేదని ఈ సూసైడ్ నోటు ఎవరికి చూపించద్దని అందులో పేర్కొన్నాడు. క్రాంతి ఆత్మహత్యతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్నారి మృతదేహాన్ని క్రాంతి మృతదేహాన్ని చెరువులు నుంచి వెలికి తీసే పోస్టుమార్టం నిమిత్తం తరలించారు పోలీసులు. విగతజీవిగా మారిన తండ్రి కూతుళ్లను చూసిన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కాగా పోలీసులు సూసైడ్ నోట్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ విచారణ చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యాంగంతో సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి లక్ష్యాలను అందుకున్నాం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము





**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 26 :** భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా మంగళవారవ ఢిల్లీలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 75 ఏళ్ల సంస్మరణ పోస్టేజ్ స్టాంప్‌ను, ఓ నాణాన్ని రిలీజ్ చేశారు. ఉభయసభలను ఉద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆమె ప్రసంగించారు. గత కొన్నేళ్ల నుంచి సమాజంలో అన్ని రంగాల కోసం, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమం గురించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆమె చెప్పారు. పేదలకు ఇండ్లు లభిస్తున్నాయని, దేశంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం అని పేర్కొన్నారు. మన రాజ్యాంగం ద్వారా .. సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లాంటి లక్ష్యాలను అందుకున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది వెల్లడించారు. గత కొన్నాళ్లుగా అనేక కీలకమైన మార్పులు జరిగాయని, జీఎస్టీతో పాటు భారతీయ న్యాయ సంహిత అమలు జరిగినట్లు చెప్పారు. వెనుకబడిన తరగతుల ప్రజల కోసం కూడా ప్రభుత్వం అసాధారణ రీతిలో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆరోగ్యం, ఇండ్లు, ఆహారానికి చెందిన భద్రత పేద ప్రజలకు దక్కినట్లు ఆమె వెల్లడించారు. మైథిలీ, సంస్కృత భాషల్లో కూడా రాజ్యాంగాన్ని ఆమె ఆవిష్కరించారు.

# బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్... భారత్ తీవ్ర ఆందోళన



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 26 :** ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిని బంగ్లాదేశ్ ప్రభుత్వం అరెస్ట్ చేయడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల భద్రత పట్ల విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి ఆయన పలు వ్యాఖ్యలు చేసినట్లు బంగ్లాదేశ్ మీడియా కథనాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో ఢాకా విమానాశ్రయంలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఆయనకు కోర్టు బెయిల్‌ను నిరాకరించింది. ఆయన అరెస్ట్‌ను నిరసిస్తూ పలు సంఘాలు బంగ్లాదేశ్‌లో ఆందోళనలు చేపట్టాయి. చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్ట్, బెయిల్ నిరాకరణపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మైనార్టీలపై దాడులు సరికాదని భారత్ పేర్కొంది. హిందువులు, మైనార్టీలందరికీ భద్రత కల్పించాలని బంగ్లాదేశ్ అధికారులను కోరినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. బంగ్లాలో ఇప్పటికే హిందువులు, మైనార్టీలపై తీవ్రవాద గ్రూప్‌లు దాడులు చేస్తున్నాయని, ఇలాంటి సమయంలోనే అరెస్ట్ ఘటన ఆందోళనకరమని భారత్ పేర్కొంది. బంగ్లాదేశ్‌లో మైనార్టీ ఇళ్లలో దోపిడీలు, విధ్వంసం, దేవాలయాలను అపవిత్రం చేయడం వంటి దారుణాలు చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేసింది. శాంతియుత సమావేశాల ద్వారా న్యాయబద్ధమైన డిమాండ్ల కోసం పనిచేస్తున్న వారిని అరెస్ట్ చేయడం దురదృష్టకరమని పేర్కొంది.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మోడీపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 26 :** సావర్కర్ మాటలు రాజ్యాంగంలో ఉన్నాయా అని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. మంగళవారం న్యూఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 'నిజం-అహింస'లతో కూడిన మహోన్నత పుస్తకం రాజ్యాంగం అన్నారు. సామాజిక సాధికరతకు బాటలు వేసిన అంబేద్కర్, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే, గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీల ఆలోచనల ప్రతిబింబమే రాజ్యాంగం అన్నారు. హింసను కొనసాగించాలని రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు.

ప్రజలను చంపుతూ అబద్ధాలతో ప్రభుత్వాలను నడపాలని రాజ్యాంగం చెప్పిందా అని ఘాటు విమర్శలు చేశారు. ప్రధాని మోడీ రాజ్యాంగాన్ని చదవలేదని.. ఒక వేళ చదివి ఉంటే ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవారు కాదన్నారు. కులగణనను తెలంగాణలో చేపడుతున్నామని.. ఇది చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. మూసి ఉన్న గదుల్లో 10-15 మందికి కుల గణన చేయడం లేదని లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. అందులో దళితులు, ట్రైబల్స్, బీసీలు, మైనార్టీలు, పేదలు ఉన్నారన్నారు. సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా మైక్ కట్ కాగా పర్లేదు ఎన్నీ సార్లు మైక్ కట్ చేసినా ప్రజా సమస్యలపై మాట్లాడుతునే ఉంటానని రాహుల్ అన్నారు. ఈ దేశంలో 3వేల సంవత్సరాల నుంచి వెనకబడిన వర్గాల గురించి మాట్లాడేటప్పుడు మైకులు కట్ అవుతూనే ఉన్నాయని రాహుల్ అన్నారు. రోహిత్ వేముల ఫొటో మన వెనక ఉందని.. అతను మాట్లాడాలని ప్రయత్నిస్తే ఆయన గొంతునే తీసేసుకున్నారని రాహుల్ అన్నారు.

RRR
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
బుధవారం 27 -11-2024

# చూసి మురిసిపోవాలే





# అన్నీ చక్కగా కనిపించేలా... అమైరా దస్తూర్ ఫ్యాషన్ షో

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 26: నటి అమైరా దస్తూర్ అన్నీ చక్కగా కనిపించేలా ఓ ఫ్యాషన్ షోలో తన అందాలు ఆరబోసింది. ఫ్యాషన్ ఐరాన్ గా పేరున్న ఈ అమ్మడు షేర్ చేసిన తాజా ఫోటోలు వైరల్ గా మారాయి.

# అండర్ గ్రౌండ్‌లోకి ఆర్జీవీ... తెలంగాణ, తమిళనాడులో పోలీసుల గాలింపు



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 26:** సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఎన్నికలకు ముందు... 'వ్యూహం' సినిమా ప్రమోషన్ల సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ల మార్ఫింగ్ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, కించపరిచే కామెంట్లు చేసిన వర్మపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు హాజరుకావాలంటూ ఆయనకు ఇప్పటి వరకు రెండు సార్లు నోటీసులు ఇచ్చారు. అయితే, పోలీసు విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. నిన్న ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరుకాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మరోవైపు, వర్మ విచారణకు హాజరుకాకపోవచ్చనే అనుమానంతో... హైదరాబాద్ లోని వర్మ నివాసం వద్దకు నిన్న ఒంగోలు పోలీసులు వెళ్లారు. వర్మను అరెస్ట్ చేయడానికి పోలీసులు వెళ్లారనే వార్తలు వచ్చాయి. అయితే, వర్మ ఇంట్లో లేరని ఆయన సిబ్బంది పోలీసులకు తెలిపారు. దీంతో, ఆయన కోసం పోలీసులు వెతుకుతున్నారు. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో గాలిస్తున్నారు. ఇంకోవైపు, వర్చువల్ గా పోలీసు విచారణకు హాజరవుతారని పోలీసులను వర్మ తరపు లాయర్లు కోరుతున్నారు. అయితే వర్చువల్ విచారణకు పోలీసులు అంగీకరించలేదు. మరోవైపు ఆర్జీవీ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బుధవారానికి వాయిదా వేసింది. దీంతో నవంబర్ 27న ఆర్జీవీ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరగనుంది.మరోవైపు ఆర్జీవీ ఆచూకీ కోసం రెండు బృందాలుగా ఏపీ పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నాయి

# బ్యూటీఫుల్‌గా అషూరెడ్డి.. హాలాండ్లో హాలీడే ట్రిప్‌ని ఎంజాయ్ చేస్తూ...



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 26:** నటి అషూరెడ్డి తన లేటెస్ట్ ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. బ్లూకలర్ బాడీ కాన్ డ్రెస్‌లో అషూరెడ్డి హాట్‌గా కనిపించింది. ఇవి చూసిన అభిమానులు వావ్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# నాగచైతన్య.. శోభితల పెళ్లి.. కీలక అప్డేట్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 26:** అక్కినేని నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల వివాహం డిసెంబర్ 4న జరగనుంది. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్ లో వీరి వివాహం పూర్తిగా బ్రాహ్మణ సంప్రదాయాల ప్రకారం జరగనుందట. శోభిత తల్లిదండ్రుల కోరిక మేరకు బ్రాహ్మణ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరగబోతోందని చెపుతున్నారు. 4వ తేదీ రాత్రి 8.13 గంటలకు పెళ్లి ముహూర్తాన్ని నిర్ణయించారు. వీరి పెళ్లి స్ట్రీమింగ్ హక్కులను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్టు సమాచారం. అన్నపూర్ణ స్టూడియోస్ లో చైతూ తాతయ్య అక్కినేని నాగేశ్వరరావు విగ్రహం ముందు వివాహం జరగనుంది. ఈ పెళ్లికి 300 మంది గెస్ట్ లు హాజరుకానున్నట్టు సమాచారం. మరోవైపు ప్రస్తుతం నాగచైతన్య 'తండేల్' మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. మరో కొత్త సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

### అన్ స్టాపబుల్ లో బాలయ్యతో వన్స్‌మోర్ అంటోన్న శ్రీలీల..

# ఎంటర్‌టైన్మెంట్ వేరేలెవల్ అంతే....?



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 26:** నందమూరి బాలకృష్ణ హోస్ట్ గా వ్యవహరిస్తోన్న 'అన్ స్టాపబుల్' ఆడియెన్స్ కు మస్త్ ఎంటర్ టైన్మెంట్ అందిస్తోంది. ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోన్న ఇప్పటికే ఈ టాక్ షోకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు విచ్చేశారు. తమ పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించి చాలా మందికి తెలియని పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇక అన్ స్టాపబుల్ నాలుగో సీజన్ కూడా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సీజన్ లో ఇప్పటికే నాలుగు ఎపిసోడ్స్ పూర్తయ్యాయి. మొదటి ఎపిసోడ్‌కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, రెండో ఎపిసోడ్‌కు మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, మూడో ఎపిసోడ్‌కు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, నాలుగో ఎపిసోడ్ కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అతిథులుగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్స్ కు ఆడియెన్స్ నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ముఖ్యంగా అల్లు అర్జున్ ఎపిసోడ్ కు అయితే రికార్డు స్థాయిలో వ్యూస్ వచ్చాయి. దీంతో అన్ స్టాపబుల్ సీజన్ 4 ఐదో ఎపిసోడ్ కు ఎవరు గెస్ట్ లుగా రానున్నారోనని ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడీ నిరీక్షణకు తెరపడింది. డ్యాన్సింగ్ క్వీన్, కిస్సిక్ బ్యూటీ శ్రీలీల బాలయ్య టాక్ షో లో సందడి చేయనుంది. అలాగే జాతి రత్నం నవీన్ పొలిశెట్టి కూడా ఈ టాక్ షోకు హాజరవుతున్నాడు.అన్ స్టాపబుల్ సీజన్ 4 ఐదో ఎపిసోడ్ కు సంబంధించిన షూటింగ్ కోసం శ్రీలీల ఆహా స్టూడియోకు వచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. స్లీవ్ లెస్ టాప్, చీరకట్టులో క్యారవాన్ ముందు హొయలు పోతున్న స్టిల్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. త్వరలోనే శ్రీలీల ఎపిసోడ్ ప్రోమో ఎప్పుడొస్తుందనేది తెలియాల్సి ఉంది.కాగా.. శ్రీలీల బాలయ్య అన్ స్టాపబుల్ షోకు రావడం ఇది రెండోసారి. గతంలో భగవంత్ కేసరి సినిమా ప్రమోషన్లలో భాగంగా పంచదార బొమ్మ కాజల్ అగర్వాల్ తో కలిసి ఈ షోలో సందడి చేసింది డ్యాన్సింగ్ క్వీన్. ఇప్పుడు మళ్లీ ఈ షోలో మెరవనుంది. ప్రస్తుతం శ్రీలీల పుష్ప2 సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ చేసింది. కిస్సిక్ పేరుతో రూపొందిన ఈ సాంగ్ ఇటీవలే గ్రాండ్ గా రిలీజైంది. ప్రస్తుతం ఈ సాంగ్ ఫుల్ ట్రెండింగ్ లో ఉంది.



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 26:** మంచు లక్ష్మీ తన ఫ్యాషన్ లుక్స్‌తో మరోసారి నెటిజన్లను అబ్బురపరిచింది. తాజాగా పింక్ బ్లేజర్ వేసుకుని.. న్యూయార్క్ నగరంలోని రోడ్లపై తిరుగుతూ హాట్ ఫోజులిచ్చింది.

# లోపట ఏమీ లేకుండా బ్లేజర్ వేసుకొని... న్యూయార్క్ నగరంలో మంచులక్ష్మి ఫోజులు

# ఎద అందాలతో కవ్విస్తూ.. హాట్ హాట్‌గా నికితా శర్మ



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 26 :** నికితా శర్మ తాజాగా ఎద అందాలతో కవ్విస్తూ ఫ్యాషన్ షోలో బోల్డ్ ఫోటో షూట్ చేసింది. ఇండియన్ టీవీ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు సిటీ ఇండస్ట్రీలోనూ రానిస్తూ అభిమానులను ఇలా అలరిస్తూ ఉంది.

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.
**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com